ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్త విభాగం

జాతీయ వార్తలు

తేదీ 07.08.2025 సమయం 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. తమ ఉప రాష్ట్రపతి అభ్యర్థిని ఎంపిక చే సే బాధ్యతను ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి , బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డాకు ఎన్డీఏ కూటమి అప్పగించింది.

2. బీహార్‌లో నిర్వహించిన ప్రత్యేక పరిశీలన ఓటర్ల సవరణ జాబితా, తదితర అంశాలపై ఈరోజు నాలుగో రోజు కూడా ప్రతిపక్షాలు నిరసన తెలపడంతో ఉభయ సభలు రేపటికి వాయిదా పడ్డాయి.

3. ఆసియాలో శ్రేయస్సు, వృద్ధిని పెంపొందించడానికి భారత్ తో మరింత భాగస్వామ్యాన్ని కోరుకుంటున్నట్టు ఫిలిప్పీన్స్ అధ్యక్షుడు ఫెర్డినాండ్ రోమ్యూల్డెజ్ మార్కోస్ జూనియర్ అన్నారు.

4. దేశ వ్యాప్తంగా ఈరోజు 11వ జాతీయ చేనేత దినోత్సవం జరుపుకుంటున్నారు.

**EVE. PAR – ADJOURN**

బీహార్‌లో నిర్వహించిన ప్రత్యేక పరిశీలన ఓటర్ల సవరణ జాబితా, తదితర అంశాలపై ఈ రోజు నాలుగో రోజు కూడా ప్రతిపక్షాలు నిరసన తెలపడంతో లోక్‌సభ , రాజ్యసభ కార్యకలాపాలు నిలిచిపోయాయి. దీంతో ఉభయ సభలను రేపటికి వాయిదా వేశారు. కాగా, లోక్‌సభ రెండవ వాయిదా తర్వాత మధ్యాహ్నం 2 గంటలకు సమావేశమైనప్పుడు , ప్రతిపక్షాలు సభ వేదిక వద్దకు దూసుకెళ్లి నినాదాలు చేస్తూ ఓటర్ల ప్రత్యేక పరిశీలన జాబితా అం శంపై చర్చకు

డిమాండ్ చేశాయి. ఈ అంశం ఎన్నికల కమిషన్ పరిశీలనలో ఉందని , సుప్రీంకోర్టులో కూడా విచారణలో ఉందని సభాపతి తెలిపినప్పటికి ప్రయోజనం లేకపోవడంతో సభను రేపటికి వాయిదా వేశారు.

రాజ్యసభలో కూడా ఇలాంటి దృశ్యాలు కనిపించాయి. మొదటి వాయిదా తర్వాత మధ్యాహ్నం 2 గంటలకు సభ సమావేశమైనప్పుడు , ప్రతిపక్ష పార్టీలు బీహార్‌లో నిర్వహించిన ప్రత్యేక పరిశీలన ఓటర్ల సవరణ జాబితా అంశంపై నినాదాలు చేయడం ప్రారంభించాయి. గందరగోళం మధ్య, సభ కోస్టల్ షిప్పింగ్ బిల్లు 2025 ను ఆమోదించింది. రాజ్యసభలో ప్రతిపక్ష నాయకుడు మల్లికార్జున్ ఖర్గే మాట్లాడుతూ , ప్రతిపక్షాలు సహకరించడానికి సిద్ధంగా ఉన్నాయని , అయితే ప్రత్యేక ఓటర్ల జాబితా అంశంపై సభలో చర్చకు అనుమతి ఇవ్వాలని అన్నారు. నిరసన తెలుపుతున్న ఎంపీలు సభ మర్యాదను కాపాడుకోవడం లేదని సభాధ్యక్షులు అన్నారు. కాగా, సభలో గందరగోళం మధ్య, సభను రేపటికి వాయిదా వేశారు.

**NSD**

**NDA VP MEETING**

ఎన్డీఏ కూటమి తమ ఉప రాష్ట్రపతి అభ్యర్థిని ఎంపిక చేయడానికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి, రాజ్యసభలో సభా నాయకుడు జె పి నడ్డాకు అధికారం ఇచ్చింది. ఈరోజు పార్లమెంట్ కాంప్లెక్స్‌లో జరిగిన ఎన్డీఏ పార్లమెంటరీ పార్టీ సభాపక్ష నేతల సమావేశంలో ఏకగ్రీవంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు మీడియా కు తెలిపారు. ఉపరాష్ట్రపతి ఎన్నికకు నామినేషన్ దాఖలు తేదీ ఈ నెల 21 వరకు ఉంటుందని , పోలింగ్ సెప్టెంబర్ 9న జరుగుతుందని , కౌంటింగ్ కూడా అదే రోజున జరుగుతుందని కిరణ్ రిజీజు చెప్పారు.

**బైట్ ... కిరణ్ రిజీజు**

**NSD**

**INDIA-PHILIPPINES PREZ**

ఆసియాలో శ్రేయస్సు , వృద్ధిని పెంపొందించడానికి భారత్ తో మరింత భాగస్వామ్యాన్ని కోరుతున్నట్టు ఫిలిప్పీన్స్ అధ్యక్షుడు ఫెర్డినాండ్ రోమ్నాల్డెజ్ మార్కోస్ జూనియర్ అన్నారు. ఈరోజు బెంగళూరులో జరిగిన ఫిలిప్పీన్స్-ఇండియా బిజినెస్ సదస్సులో ప్రసంగించారు. ఎలక్ట్రిక్ వాహనాలు, అధునాతన ఎలక్ట్రానిక్స్, పునరుత్పాదక ఇంధనం, వ్యవసాయం, ఆరోగ్య సంరక్షణ, సైబర్ భద్రత రంగాలలో దీర్ఘకాలిక సహకారం కోసం ఆరు ప్రాధాన్యతా రంగాల గురించి ఆయన మాట్లాడారు. ద్విముఖ వాణిజ్యాన్ని పెంచడానికి , పైవి భరితమైన ఉత్పత్తి సాధన, సరఫరా గొలుసు ఏకీకరణను ప్రోత్సహించడానికి ఫిలిప్పీన్స్ భారతదేశంతో ప్రాధాన్యతా వాణిజ్య ఒప్పందాలను కొనసాగిస్తుందని ఆయన తెలియజేశారు. ఈరోజు జరిగిన చర్చల సందర్భంగా, సమాచార సాంకేతికత పరిజ్ఞానం , టెలికమ్యూనికేషన్, వ్యర్థాల నుండి ఇంధన ఉత్పత్తి, ఆరోగ్య సంరక్షణ , వ్యాపార ప్రక్రియ నిర్వహణ , డిజిటల్ మౌలిక సదుపాయాల రంగాలలో ఫిలిప్పీన్స్ లో పెట్టుబడులు పెట్టేందుకు భారతీయ కంపెనీలు 18 అవగాహన ఒప్పందాలపై సంతకాలు చేశాయి.

**NSD**

## BREAK

ఆకాశవాణి వార్తలు వింటున్నారు. మరిన్ని Updates కోసం హైదరాబాద్ ప్రాంతీయ వార్తా విభాగం "ఎక్స్" handle @ airnews_hyd ని ఫాలో అవండి. AIR News Hyderabad YouTube Channel కి సబ్ స్క్రైబ్ చేయండి.

**NATIONAL HANDLOOM DAY**

దేశ వ్యాప్తంగా ఈరోజు 11వ జాతీయ చేనేత దినోత్సవం జరుపుకుంటున్నారు. మన దేశంలో సుసంపన్నమైన చేనేత సంప్రదాయాన్ని పండగలా జరుపుకునేందుకు ఈ దినోత్సవం జరుపుకుంటారు. 1905లో బ్రిటీష్ వారి పాలనకు వ్యతిరేకంగా దేశీయ పరిశ్రమలను ప్రోత్సహించడానికి, ముఖ్యంగా చేనేత వస్త్రాలకు మద్దతిచ్చేందుకు జరిగిన చారిత్రాత్మక స్వదేశీ

ఉద్యమాన్ని గౌరవించడం ఈ దినోత్సవం ముఖ్య ఉద్దేశంగా ఉంది. ఈ సందర్భంగా కొత్త ఢిల్లీలో భారత మండపంలో జరిగిన కార్యక్రమంలో ప్రభుత్వం సంత్ కబీర్ చేనేత అవార్డులను జాతీయ చేనేత అవార్డులను కేంద్ర జౌళీ శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్ ప్రదానం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..

బైట్ ... గిరిరాజ్

కాగా, ఈ కార్యక్రమంలో పాల్గొన్న సహాయ మంత్రి పబిత్రా మార్గరీటా మాట్లాడుతూ...

**బైట్** ... పబిత్రా మార్గరీటా

**NSD**

**PM FARMERS PARLIAMENT**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈరోజు పార్లమెంటులో తమిళనాడుకు చెందిన రైతుల బృందంతో సమావేశమయ్యారు. రైతుల అనుభవాల తో పాటు , ఉత్పాదకతను పెంచడానికి , స్థిరత్వాన్ని పెంచడానికి ఆవిష్కరణలు , నూతన వ్యవసాయ పద్ధతులను స్వీకరించడంపై వారి కి గల అవగాహనను తెలుసుకున్నానని నరేంద్రమోదీ సామాజిక మాధ్యమ పోస్ట్‌లో తెలియజేశారు.

**NSD**

**FOOD & PUBLIC DISTRIBUTION AMENDMENT**

కూరగాయల నూనె ఉత్పత్తులు, వాటి ఉత్పత్తి, లభ్యత (నియంత్రణ) ఆర్డర్, 2011 కు సవరణ ప్రకటనను ఆహార, ప్రజా పంపిణీ శాఖ జారీ చేసిం ది. ఈ సవరణ 2008 గణాంకాల సేకరణ చట్టం ప్రకారం నిబంధనలను చేర్చడం ద్వారా వంట నూనె రంగంలో డేటా సేకరణ విధానాలను బలోపేతం చేయడానికి ఈ సవరణ తీసుకొచ్చినట్లు మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది.

**NSD**

**MDoNER-ASSAM ROAD**

అస్సాంలోని మంగోల్డోయ్ - మజికుచి రహదారి నిర్మాణానికి ఈశాన్య ప్రాంత అభివృద్ధి మంత్రిత్వ శాఖ ఆమోదం తెలిపింది. 15 కిలోమీటర్ల పొడవు , దాదాపు 45.31 కోట్ల

రూపాయల వ్యయంతో కూడిన ఈ ప్రాజెక్టును ఈశాన్య ప్రత్యేక మౌలిక సదుపాయాల అభివృద్ధి పథకం కింద అమలు చేస్తారు. ఈ ప్రాజెక్టు దరంగ్ , ఉదల్గురి జిల్లాల మధ్య ప్రత్యక్ష అనుసంధానం కల్పిస్తుంది. తద్వారా మంగళ్‌డోయ్ , భేర్గావ్ మధ్య దూరం 7.2 కిలోమీటర్లు తగ్గుతుందని ఈశాన్య ప్రాంత అభివృద్ధి మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలియజేసింది.

**NSD**

**NADDA-SUVENDU ATTACK**

పశ్చిమ బెంగాల్ లో ప్రతిపక్ష నేత సువేంద్ అధికారిపై టిఎంసీ కార్యకర్తలు దాడి చేయడాన్ని కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి, బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపీ నడ్డా ఖండించారు. ఈ దాడి ప్రజాస్వామ్యంపై జరిగిన దాడిగా ఆయన సామాజిక మాధ్యమ పోస్టులో పేర్కొన్నారు. రాష్ట్ర పోలీసుల సమక్షంలో జరిగిన ఈ దాడి మమతా బెనర్జీ ప్రభుత్వంలో శాంతి భద్రతలు పూర్తిగా క్షీణించాయని చెప్పడానికి ఒక ఉదాహరణ అని అన్నారు.

**NSD**

**IMD – WARNING**

ఈశాన్య రాష్ట్రం సిక్కిం లోని పలు జిల్లాలకు భారత వాతావరణ శాఖ ఈనెల 13 వరకు వాతావరణ హెచ్చరికను జారీ చేసింది. ఆ ప్రాంతంలో అనేక ప్రాంతాల్లో ఒక మోస్తరు వర్షాలు అలాగే మారుమూల ప్రాంతాల్లో భారీ వర్షాలు కురియవచ్చు. గ్యాంగ్ టక్, పాక్యాంగ్, నమ్చీ, గ్యాల్సీ, మాంగాన్, తదితర జిల్లాలకు ఈ యెల్లో హెచ్చరిక జారీ చేశారు. ఇందువల్ల కొండచరియలు విరిగిపడవచ్చు. వాహనాల రాకపోకలు దెబ్బతినవచ్చు. ఆకస్మిక వరదలు సంభవించవచ్చు.

**NSD**

**JAPAN-RAIN**

జపాన్ లోని హోకు రికు ప్రాంతంలో కొండచరియలు, వరదలు సంభవించవచ్చని, నదుల నీటిమట్టం పెరగవచ్చని ఆ దేశ వాతావరణ శాఖ హెచ్చరించింది. మూడు గంటల్లోనే 148 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైందని పేర్కొంది. జపాన్ సముద్రంలో అల్పపీడన ప్రభావం నెలకొంది.

**NSD**

**CLOSING**

ఆకాశవాణి వార్తలు ఇంతటితో సమాప్తం. తిరిగి మధ్యాహ్నం ఒంటి గంటా 10 నిమిషాలకు ప్రాంతీయ వార్తలు వింటారు.

**GAURAV::KAVITA EPP 07.08.2025**
**EVE. PAR - ADJOURN**

Proceedings of the Lok Sabha and the Rajya Sabha continued to be marred by the opposition protest over the Special Intensive Revision exercise conducted in Bihar and other issues on the fourth day of this week. Due to the opposition ruckus, both the Houses have been adjourned for the day.

When the Lok Sabha met after the second adjournment at 2 PM, opposition parties trooped into the well raising slogans and demanded discussion over the SIR issue. The Presiding Officer said, SIR issue is under the preview of the Election Commission and the process is underway. He said, the matter is also under sub-judice in the Supreme Court and the discussion cannot be held in the House. He urged the protesting MPs to go back to their seats and allow the House to function. Amid the noisy scene, the House passed the Manipur Goods and Services Tax (Amendment) Bill 2025 and the Manipur Appropriation (No 2) Bill 2025. The Presiding Officer expressed displeasure over the continued protest of the opposition MPs reminding them to fulfil their constitutional duties by participating in the discussion. Amid pandemonium, the Chair adjourned the House for the day.

Earlier, when the Lok Sabha met after the first adjournment at 12 Noon, Union Finance Minister Nirmala Sitharaman introduced the Manipur Goods and Services Tax (Amendment) Bill, 2025. The Bill aims to further amend the Manipur Goods and Services Tax Act, 2017. She also tabled an explanatory statement mentioning reasons for immediate legislation by promulgation of the Manipur Goods and Services Tax (Amendment) Ordinance, 2025. The Presiding Officer tried to run the Zero Hour but the opposition members started sloganeering demanding discussion on the Special Intensive Revision issue. She said, the government is ready for discussion on any issue and urged the opposition's MPs to allow the House

to function. She said the conduct of the opposition MPs is not appropriate. As the ruckus continued, the Presiding officer adjourned the House till 2 PM.

Earlier, when the Lok Sabha met for the day at 11 AM, Lok Sabha Speaker Om Birla tried to run the Question Hour but the opposition members started sloganeering. He said the opposition members are not following the parliamentary norms and traditions of the democracy. He repeatedly appealed to the protesting members to go back to their seats, but in vain. Amid the noisy scene, Housing and Urban Affairs Minister Manohar Lal replied to a question related to the status of Smart Cities Mission. As the noisy scene continued, the Speaker adjourned the House till 12 Noon.

Similar scenes were also witnessed in the Rajya Sabha. When the House met after the first adjournment at 2 PM, opposition parties started sloganeering over the SIR issue. Amid the noisy scene, the House passed the Coastal Shipping Bill 2025. Leader of the Opposition in the Rajya Sabha Mallikarjun Kharge said, opposition is ready to cooperate but the discussion must be allowed in the House over the SIR issue. The Presiding Officer said, protesting MPs are not maintaining the decorum of the House. Amid pandemonium, the Chair adjourned the House for the day.

Earlier, when the House met for the day at 11 AM, Deputy Chairman Harivansh rejected the adjournment notices moved by the different political parties relating to various issues but the notices were rejected citing ruling. He appealed to the opposition members to go back to their seats and allow the House to function. Mr. Harivansh said more than 51 hours have been lost due to continuous disruptions in the Rajya Sabha. He said the Zero Hour and the Question Hour are for members and opposition MPs should allow the House to function. As the pandemonium continued, the Deputy Chairman adjourned the House till 2 PM.

**<>PARLIAMENT TEAM/1454/MAIL/ 1458**

**GAURAV EP-I 07.08.2025**

**NATIONAL HANDLOOM DAY (FOR PARIKRAMA)**

The 11th National Handloom Day is being celebrated across the country today. The day aims to recognise country’s rich weaving traditions. The celebration honours the historic 'Swadeshi Movement' launched on August 7, 1905, which promoted indigenous industries, especially handlooms, as a form of resistance to British rule. As part of the National Handloom Day celebrations, the government today conferred the Sant Kabir Handloom Awards as well as the National Handloom Awards 2025 at Bharat Mandapam in New Delhi. The awards were conferred by Union

Textiles Minister Giriraj Singh. The event was also attended by Minister of State for Textiles, Pabitra Margherita. A report

**(V/C-BHANU)**

The awards aim to recognise the work of weavers, designers, marketers, start-ups, and producer companies who have made a significant contribution in the field. Addressing the gathering on the occasion of the 11th National Handloom Day, Mr Singh said that today the world is demanding sustainable textile products, and the Indian handloom industry is addressing that need. The Minister also called for popularizing handloom products across the globe.

**(BYTE- GIRIRAJ SINGH in MAIL)**

Talking exclusively to Akashvani News, Minister of State Pabitra Margherita highlighted that the government is providing every possible assistance to the weavers from special training to linking them to the global market.

**(BYTE- PABITRA in NSD GROUP)**

An awardee named Rajendra Sudharshan from Solapur, Maharashtra, who was conferred with the Sant Kabir award talked about his roots in Handloom weaving and the type of designs manufactured by him.

**(BYTE- RAJENDRA SUDHARSHAN in NSD GROUP)**

For Parikrama, with Vishnu, Bhanu Pratap Singh, Akashvani News.

**<><>BHANU/VISHNU/1541 HRS**

**GAURAV EP-I 07.08.2025**

**NDA VP MEETING**

NDA has authorised Prime Minister Narendra Modi and leader of the house in Rajya Sabha J P Nadda to select the alliance's Vice President candidate. Addressing the media, Parliamentary Affairs Minister Kiren Rijiju said that the decision was taken unanimously during the NDA Parliamentary party floor leaders meeting held in the Parliament Complex today. He said the meeting was chaired by Defence Minister Rajnath Singh. Mr Rijiju said, the decision taken by the Prime Minister will be accepted by all the NDA parties. He said, the date for the filing of nomination for the election of the Vice-President will be till 21st of this month. The Minister

said, the polling will be held on 9th September and counting will also be on the same day.

**(Byte - Kiren Rijiju)**

**<><>DIPENDRA/1727 HRS**

**GAURAV::RZ EP-I 07.08.2025**

**INDIA-PHILIPPINES PREZ**

The Philippines President Ferdinand Romnaldez Marcos Jr has sought greater partnership with India to build prosperity and growth in Asia. He was addressing the Philippines-India Business forum in Bengaluru today. In his address the Philippines premier said that both the countries can share and shape regional knowledge, deepen supply chain resilience and ensure inclusive innovation in the region. He spoke of six priority sectors for long term collaboration in the areas of Electric vehicles, advanced electronics, renewable energy, agriculture, healthcare and cyber security. He informed that the Philippines will pursue preferential trade agreements with India to enhance two way trade, encourage product diversification and supply chain integration. He stressed that Joint Ventures or collaborations are possible between the two countries in smart manufacturing, green metal, data analysis infrastructure and ship building. He acknowledged India's expertise in Pharmaceuticals, Research, Design and Development, digital technology, IT-BT, healthcare and clean energy and added that Philippines would be keen to partner with India for a convergence to create greater value. During the deliberations today, 18 Memorandum of Understanding and Letter of Intent were signed by the Indian companies for investments in the Philippines in the areas of Information Technology, Telecommunication, waste to energy generation, healthcare, business process management and digital infrastructure.

**<><><><>SUDHINDRA/ BENGALURU/ MAIL/ 1809 HRS.**

**GAURAV EP-I 07.08.2025**

**PM FARMERS PARLIAMENT**

Prime Minister Narendra Modi today met with a group of farmers from Tamil Nadu earlier in the Parliament. In a social media post, Mr Modi informed that he was amazed to hear about the experiences of the farmers and their focus on innovation and embracing new farming techniques to boost productivity as well as increase sustainability.

**<><>BHANU/1746 HRS**

**GAURAV EP-I 07.08.2025**

**MDoNER-ASSAM ROAD**

The Ministry of Development of North Eastern Region has approved the construction of Mangoldoi- Mazikuchi road in Assam. Having a length of fifteen kilometres and costing approximately 45.31 crore rupees, the project will be implemented under the North East Special Infrastructure Development Scheme. The Ministry of Development of North Eastern Region in a statement informed that the project will serve as a direct link between the Darrang and Udalguri District thereby reducing the distance between Mangaldoi and Bhergaon by 7.2 kilometers.

**RISHU/DIPENDRA/1637 HRS**

**NADDA-SUVENDU ATTACK**

Union Health Minister and BJP President Jagat Prakash Nadda today condemned the alleged attack on leader of opposition in West Bengal, Suvendu Adhikari by TMC workers. In a social media post, Mr Nadda called this attack is an attack on democracy. He also mentioned that this brazen assault took place in the presence of state police, a telling reflection of the complete breakdown of law and order under Mamata Banerjee's government. BJP President also said that West Bengal Chief Minister Mamata Banerjee must be held accountable for lawlessness and political violence in the state.

**SAKLEN/1618 HRS**

**GAURAV::KAVITA EP-II 07.08.2025**

**JAPAN-RAIN**

Japan's Meteorological Agency (JMA) has issued warnings of landslides, flooding, and rising river levels as torrential rains hammer the Hokuriku region. According to the Japan Meteorological Agency (JMA), a record 148 millimetres of rain was recorded over a three-hour period. The JMA also noted that a band of rain clouds had formed over Kaga in Ishikawa Prefecture, a central region devastated by the Noto Peninsula earthquake on New Year's Day 2024, which claimed more than 600 lives. Authorities remain on high alert amid fears of further damage. The unstable conditions stem from a low-pressure system over the Sea of Japan. The rain front is expected to drift southward, affecting wide areas from eastern to western Japan through Saturday.

**<><><><>BISHAL/IANS/1556 HRS**

**GAURAV EP-I 07.08.2025**

**FOOD & PUBLIC DISTRIBUTION AMENDMENT**

The Department of Food and Public Distribution, has notified an amendment to the Vegetable Oil Products, Production and Availability (Regulation) Order, 2011. The Ministry in a statement said that the amendment seeks to strengthen data collection mechanisms in the edible oil sector through the incorporation of provisions under the Collection of Statistics Act, 2008. It added that this enhancement is designed to benefit both consumers and stakeholders across the edible oil value chain. Further, the Ministry said that under this amendment the Government will be equipped to undertake timely policy interventions with improved visibility on domestic production, imports, and stock levels. It added that the amendment enhances transparency, facilitates better market intelligence, and supports evidence-based policymaking and also enables closer monitoring of production and stock positions, and ensuring consistent availability of edible oils.

**ROHAN/DIPENDRA/1713 HRS**

**GAURAV::KAVITA EP-I**
**07.08.2025**
**IMD - WARNING**

The India Meteorological Department, Gangtok has issued a Yellow Warning for several districts of Sikkim till 13th of this month from today. Due to a strengthening monsoon trough and moisture incursion from the Bay of Bengal, the region is likely to witness light to moderate rainfall at most places, with isolated heavy showers expected on those days. The warning applies to Gangtok, Pakyong, Namchi, Gyalshing, and Mangan districts . This may cause potential landslides, effecting road communication, flash floods, and disruptions in day to day works.

**<>MANAS/**

**GANGTOK/MAIL/1509 HRS**